## అధర రత్నం

కొన్నినాళ్ళకు వచ్చిన నన్ను చూచి
చెలియ మాటాడలేదు, నే జేయి పట్టి
గిలుకుమని మళ్ళె— వెళ్ళి కౌగించు జేర్చి
ఓష్ఠ మాశింప నన్ను బిట్టుటిమి చూచె

అట్లులుమి చూచెడి పడంతి యధరపాన
మాచరించుట యన నిజమైన దేవ
తామృతము ద్రావుటేయగు నవని మీద
తక్కినవి నిక్కమగు అమృతాలు కావు

ప్రక్కలింతలు చిట్లిన గాట్లు పడిన గాని
ధరణి రత్నాల ధర వాల తగ్గిపోవు
కదిసి ముద్దిడునప్పుడు గాటు వడిన
అధర రత్నమ్ము వెల మాత్ర మధికమగును.

(ప్రాకృత కవితకు అనువాదం)

—ఉత్పల

దాంతో విఘ్నభట్లుగారి మేనల్లుడే తనూ ఒక మేడ కొనేశారు ఏదో తింటుండానే.

ఆ రెండు మేడల మధ్య గోడ తనవొచ్చి కావశాస్త్రిగారు, విఘ్నభట్లుగారు బద్ధ విరోధులయ్యారు.

విఘ్నభట్లుగారి మనవడు ఫుల్లమ్మ మేసిన అట్లు ధ్యానంగా తిన్నాడు. ఒకనాడు!

అది చూసిన కావశాస్త్రిగారి మేనల్లుడు కావశాస్త్రికే చెప్పాడు, ఆ సంగతి.

సాక్ష్యాలు చూడగల్గినని, విఘ్నభట్లుగారిని వీధిలో కేడ్చి, సవాలక్ష్లు పెట్టి కక్ష సాధించడానికి ఇదే మంచి అవకాశమనుకున్నాడు కావశాస్త్రి.

అందుకోసం ఫుల్లమ్మని పూజార్ల యూనియన్‌లో మభారం చేయించాడు.

“ఎంత సంప్రదాయమైనా అప్పు మ్రుంగం తప్పక అట్లు తింటాడు మంచి. ఖహ లాభం లేదు. వాళ్ళే పెరేట్ గుడికి తాళం పెట్టేయాలంటుంది.”! విఘ్నభట్లుగారే ఫుల్లట్లు తిన్నంత గట్టిగా పట్టు పట్టాడు కావశాస్త్రి.

మనవడు చేసిన తప్పుకి విఘ్నభట్లుని వెలేయడం సబబుకాదు. అయినా ఈ విషయం హిందీలో విఘ్నభట్లుతో వాదించే ముందు ప్రాయశ్చిత్తం ఏదైనా ఉంటేమో తెలుసుకో మరిదిపైనా అడిగిచూద్దాం అంది యూనియన్.

“సరే, అన్ని శాస్త్రాల క్షుణ్ణంగా తెలిసిన ఘనాపాటి అగ్నిహోత్రావధానుల గారిని అడుగుదాం, పదండి”, అన్నాడు కావశాస్త్రి.

“అయినవాడు పక్కిలో వుంటారు. ఎవరితోనూ మాట్లాడరు. సంధ్యావార్చుకోడానికి రోజూ ఉదయం రేవుకి వెడతారు. రేవుకాడ పట్టుకుందాం”, అంది యూనియన్.

మర్నాడు యూనియన్ ప్రతినిధుల్ని రేవుకెళ్ళాడు, కావశాస్త్రి.

రేవంతా గాలించారు. అగ్నిహోత్రావధానులు గారు ఎక్కడా కనబడలేదు.

రావిచెట్టు కింద ఫుల్లమ్మ.

మట్టూ పొయ్యిల్ని పేర్చి, పెనాలెక్కించి, చింపిన తల విరబోసుకుని అట్లు వేస్తోంది ఫుల్లమ్మ.

ఎడతెరిపిలేని గాడాం స్వర సంపదకి అయినా వివిధ స్థాయిల్లో పెనాలమోత, అట్లు మరియు మరియు, పంపుతున్న విస్తరాకుల పరంపరలు, వాటిలోంచి అట్ల దట్టింపు, పచ్చడి ముంతలో కర గరిటెల చేపుకోడాలు, కాళీ అవుతున్న పిండి గిన్నెల డింకీలు, కొత్తగా పులుస్తున్న పిండి బుడబుడలు, కొరకండుల ఎగసెగం విటపటలు, ఎట్టకేలకు అట్లు అందుకుంటున్నవారి నిట్టూర్పులు, ఎంతకూ అట్లు అందనివారి అరుపులు, వివిధ భంగిమల్లో ఫుల్లమ్మ చిందులు, పెల్లపై పడిన కంకిలు, మధ్య మధ్యన పైన వంతెన దభ దభలు, వీటన్నిటికీ శృతి కలుపుతూ గోదావరి గలగలలు వింటూ జలతరంగం వాయిస్తున్నట్టు ఫుల్లమ్మ హస్త విన్యాసాన్ని దానికి మించిన చేయి తిరుగుడు చూస్తుంటే “ఫుల్లట్ల వేదిక” అన్న ప్రత్యేక పేర కచ్చేరీలో సాక్షాత్కరించిందా అనిపించింది ఆ యూనియన్‌కి. వారిని చూస్తూనే మరుక్షణంలోనే ఫుల్లమ్మ సభనందించారు, యూనియన్ వాళ్ళు పూజార్లు.

యుద్ధానికి పోటమైనట్టు మూలలో పెద్దమనుషులు మట్టూ మెట్లమీద కూర్చుని, పొయ్యి మంటలలోకే చూస్తూ అట్లకోసం పడిగాపులు కాస్తున్నారు.

ఎవరో పట్టుశాలువా ముసుగేసుకొని అట్లు అందుకోడానికి ఫుల్లమ్మ చేసి ఒక అడుగు ముందుకేశారు.

అనుమానం వేసి అటు చూసింది యూనియన్.

వారికి తగిలించిన గంధపెందేరం తళుక్కుమని మెరిసింది.

“అదిగో అవధానిగారు” అంది యూనియన్ ముక్కుమీద వేలేసుకుంటూ.

నివ్వెరపోయారు కావశాస్త్రిగారు. సాక్షాత్తూ అగ్నిహోత్రావధానులు గారే ఫుల్లట్లకోసం అలా వచ్చి పోయినందుకు.

అట్లందుకొని, పచ్చడి ఒలికిపోకుండా శాలువాని ఒదుపుగా పట్టుకొని మడిగా తిందామని కాస్త పక్కకు వచ్చిన అవధాన్లుగారికి యూనియన్ సభ్యులు ఎదురయ్యారు. కాస్త గతుక్కుమన్నా ఇట్టే తమాయించుకొని, ఠీవిగా అడిగారు “అందరూ ఇలా వచ్చారు ఏమిటి” — చిరునవ్వు చిందిస్తూ.

“అయ్యా! మీరు నిష్ఠాగరిష్ఠులు, ఊర్లో పేరుమోసిన ఘనాపాటి అయ్యుండి ఈ రేవులో ఫుల్లట్లు తినడం సబబేనా,” అని అడిగింది యూనియన్.

“అందుకే మూల ప్రతిష్ఠ ఇట్లా బజారు పాలయింది. అయింపే” అన్నారు కావశాస్త్రిగారు గింజుకుంటూ, అక్షరాన్నిటికీ చేసేది పచ్చురేట్టేటు.

విచిత్రాలల్లారా! నేను విషయంలో శాస్త్రాన్ని తెలిగతోవాను. ఇంతే కాదు,



